بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

సంపుటి 1

సంచిక 28

వార్షిక చందా 300/-రూ॥

వార పత్రిక బదర్ ఖాదియాన్

The Weekly BADAR Qadian TELUGU

సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్

ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్

www.akhbarbadrqadian.in

12 జుల్ హజ్ 1437 హి.ఖ, 15 తబూక్ 1395, హి.శ, 15 సెప్టెంబర్ 2016

## అహ్మదియ్యా వార్తలు

సయ్యెద్నా హజ్రత్ అమీరుల్ మువినీన్ అయ్యదహు తాలా బినస్రిహిల్ అజీజ్ అల్లాహ్ తాలా దయతో క్షేమంగానే యున్నారు. అల్‌హందులిల్లాహ్.

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ ఆయురారోగ్యము, ఉన్నత ఆశయాల సాధన, ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు కొనసాగించ గలరు. అల్లాహ్ తాలా అనుక్షణం హుజూర్ ను రక్షించుచు సహాయ, సహకారాము అందించుగాక! (ఆమీన్)

**మానవ ప్రావీణ్యతలన్నింటిని తనలో కల్గిన ఒక మహా ప్రవక్తను మరియు ప్రపంచ సంస్కరణార్ధమైన అతని సంపూర్ణమైన, పరిపూర్ణమైన శాసనంను నేను అనుసరిస్తున్నందునే ప్రపంచ సంస్కరణకు మూలమైన శక్తులు నాకు అనుగ్రహించ బడినవి.**

**నేను కేవలం ప్రవక్తనే కాదు, ఒకవైపు ప్రవక్తను, మరోవైపు అనుచర ప్రవక్తను. తద్వార హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం దైవశక్తులను, దైవానుగ్రహముల ప్రావీణ్యతలను నిరూపించగలను.**

**ఉపదేశములు : హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం**

మానవ ప్రావీణ్యతలన్నింటిని తనలో కల్గిన ఒక మహా ప్రవకన్తు మరియు ప్రపంచ సంస్కరణార్ధమైన అతని సంపూర్ణమైన, పరిపూర్ణమైన శాసనంను నేను అనుసరిస్తున్నందునే ప్రపంచ సంస్కరణకు మూలమైన శక్తులు నాకు అనుగ్రహించ బడినవి. అందువలనే నాకు అనుగ్రహించిన స్వాభావిక శక్తులను హజ్రత్ మసీహ్ అలైహిస్సలాంకు అనుగ్రహించ లేదనుటలో సంశయం ఎందుకు?. అతడు కేవలం ఒక జాతి సంస్కరణ కొరకే వచ్చెను. మరియు ఒకవేళ వారు(అ) నా స్థానంలో అవతరించిన కూడ అల్లాహ్ తాలా అనుగ్రహముతో నేను నెరవేర్చుచున్న కర్తవ్యమును వారు వారి స్వాభావిక లక్షణాల వలన నెరవేర్చక పోయేవారు. **“ వ హాజా తహదీస నఅమతల్లాహి వలా ఫక్‌ర”** అదే విధముగా ఒకవేళ హజ్రత్ మూసా (అ) మన ప్రవక్త స్థానంలో అవతరించినను మన ప్రవక్త నిర్వర్తించిన కర్తవ్యమును నిర్వహించక పోయేవారు. ఒకవేళ పవిత్ర ఖుర్‌ఆన్ స్థానంలో తౌరాత్ అవతరించినను ఆ గ్రంథము పవిత్ర ఖుర్‌ఆన్ బోధించిన పరిపూర్ణ బోధనల వలె బోధించక పోయేది. మానవ జీవనంకు చెందిన వివిద దశలు దైవ రహస్యమయమై యున్నవి. ఈ విషయంలో ఆక్రోశించడం, అలక చెందడం ఉత్తముల లక్షణము కాదు. హజ్రత్ ఈసా (అ)ను ఏ సర్వ శక్తి వంతుడైన దైవం సృష్టించాడో ఆ దైవమే వారి(అ) కన్న గొప్ప వారిగా మరెవరిని సృష్టించలేడా?.+ ఒకవేళ ఈ అంశంను గూర్చి పవిత్ర ఖుర్‌ఆన్‌లో ఏదైన సూక్తి ఉన్నచో దానిని బహిర్గత మొనర్చాలి. పవిత్ర ఖుర్‌ఆన్ సూక్తిని తిరస్కరించు వాడు అందరికన్న పెద్ద దుష్టుడు. లేనిచో నన్ను సంతృప్తి పర్చుటకు గత 23 సంవత్సరాలుగా వేల నిదర్శనములతో, ఎన్నో అద్భుతాలతో నాపై అవతరిస్తున్న పావనమైన దైవవాణికి భిన్నంగా నేను ఎందుకు కథనంను వల్లించెదను. ఏ దైవ కార్యము కూడ సమాలోచనము, విజ్ఞత లేకుండ ఉండదు. ఒక వ్యక్తిని అనవసరంగా దేవుడిని చేసి 40 కోట్ల మంది అతనిని ఆరాదించుటను చూసి, వారి అభిమతం కూడ అతిశయోక్తి హద్దులను దాటిన వేళ అతడు నన్ను అవతరింపజేసి పూర్వం గడిచిన ప్రవక్తలందరి నామములతో నన్ను సత్కరించెను. కాని మసీహ్ ఇబ్నే మరియం ( మరియమ్మ కుమారుడైన ఈసా) అనే నామమును నాకు ప్రత్యేకిస్తు, వారి(అ) కి అనుగ్రహించని ఎన్నో శుభములను, లాభాలను నాకు అనుగ్రహించాడు. తద్వారా అనుగ్రహం దేవుని చేతిలోనే ఉన్నది, అతడు ఎవరిని అనుగ్రహించ దలచుకున్నాడో వారినే అనుగ్రహించునని ప్రజలకు అవగాహన కల్పించదలచాడు. ఒకవేళ ఈ విషయాలను నేను నా స్వంతంగా తెలుపుచున్నచో నేను అసత్యవంతుడిని. కాని ఒకవేళ దేవుడే నా సత్యతకు నిదర్శనములను చూపినను నన్ను తిరస్కరించుట దైవనిష్ఠాపరతకు భిన్నమైన చర్య అగును. అంతేగాకా దానియాల్ ప్రవక్త కూడ నా అవతరణను గూర్చి **నా అవతరణ దేవుడు ఉగ్ర రూపం దాల్చు సమయంలో జరుగునని, నా సమయంలో దైవదూతలకు దెయ్యానికి అంతిమ యుద్ధం జరుగునని, ఆ సమయంలో మునుపెన్నడు చూవని నిదర్శనములను దైవం చూపునని, చూపరులకు దేవుడె నేలపైకి వచ్చినట్లు భ్రమ కల్గునని** తెలుపెను కదా! దీనిని గూర్చియే అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్‌ఆన్‌లో **“ అల్ యంజురూన ఇల్లా అ౽ యాతియా హుముల్లాహు ఫిజులలిన్ మినల్ ఘమామి.”** అని తెలుపెను. అనగా ఆరోజు మేఘాలలో నీ దేవుడు ప్రత్యక్షమగును. అర్థం, దేవుడు మానవుని ప్రతిరూపంలో తన మహత్త్వమును చూపును. తన రూపంను ప్రదర్శించును. అన్యారాధన, నాస్తికత్వం సరిహద్దులకు చేరినను అతడు సహనం వహించెను, ఒక గుప్త నిధి వలె కనుమరుగయ్యెను. కాని నేడు అన్యారాధన, మానవున్ని పూజించుట వంటివి హద్దులు మీరినవి. అంతేగాకా అవి ఇస్లాంను తమ పాదముల క్రింద నలిపివేస్తున్నవి. అందువలనే “నేను నేలపై అవతరించెదనని, ఆదము సంతానం ప్రారంభమైన నాటి నుండి నేటి వరకు ఎవరు కనీవినీ ఎరుగని, చూడని విపత్తులను నేను సృష్టించెదనని” స్వయముగా దైవమే ప్రకటించుకున్నాడు. ఇందులో దాగిన తత్వం ఏమనగా శత్రువుల దాడులను తిప్పి కొట్టడమే గాక వారిని పూర్తిగా నిస్సహాయులను చేయడం. మానవ ఆరాధకులకు విగ్రహారధకులపై ఎంత అతిశయోక్తి గలదో ఆ అతిశయోక్తి కూడ హద్దులు మీరినది. అందుకే దేవుడే స్వయంగా పోరాడుటకు సిద్ధమయ్యెను. అతడు మానవునికి ఎలాంటి ఖడ్గంను ప్రసాదించడు, మరేలాంటి జిహాద్ ( ధర్మ యుద్ధము ) ను చేయడు. కేవలం తన శక్తిని మాత్రమే ప్రదర్శించును. ఇద్దరు మసీహ్‌లు అవతరించెదరని, చివరి మసీహ్( అనగా నేటి కాలంలో అవతరించు మసీహ్) ప్రథమ మసీహ్ కన్న గొప్పవారని యూదుల విశ్వాసం. కాని క్రైస్తవులు మాత్రం ఒకే ఒక్క మసీహ్‌ని విశ్వసించెదరు. అతడే మరల తన పూర్వపు శక్తుల కన్న అధిక శక్తులతో అవతరించి, ప్రపంచములో గల వర్గముల మధ్య తీర్మాణం చేయునని, తన పూర్వపు శక్తి యుక్తులతో ఎలాంటి పోలికలు లేకుండ ఎంతో శక్తితో అవతరించు నని వారు తెలుపుకొందురు.

మొత్తమునకు చివరి కాలంలో రాబోవు మసీహ్ తన శక్తి యుక్తుల పరంగా, నిదర్శనముల పరంగా పూర్వం అవతరించిన మసీహ్ కన్న ఘనుడని ఇరు వర్గీయుల నమ్మకం. ఇస్లాంలో కూడ చివరి కాలపు మసీహ్‌కు “హకం” ( నిర్ణయాధి కారి) అని నామకరణం చేయడమైనది. అంతేగాకా వారు (అ) ప్రపంచములో గల ధర్మములన్నింటిలో సత్యమైన ధర్మమును ప్రకటించును. మరియు కేవలం తన శ్వాసతోనే నాస్తికులను నామరూపాలు లేకుండ చేయునని చెప్పుకోవడం జరుగుతుంది. దీని భావం ఏమనగా దేవుడు అతనితో నుండును. అతని శ్రద్ధ, దు:ఆ విద్యుత్తు కన్న వేగంగా పనిచేయును. వారిపై ఎంతగా సత్యనిదర్శనమును చూపుననగా వారు మృతుల వలె మారుదురు. మొత్తానికి దైవ గ్రంథములు పొందినవారు, ముసల్మానులు అందరు ముక్త కఠంతో తెల్పునది ఏమనగా ప్రథమ మసీహ్ కన్న తరువాత వచ్చె మసీహ్‌యే ఘనుడు. యూదులు కూడ ఇరువురు మసీహ్‌లను అంగీకరించుచున్నారు. చివరి మసీహ్ ప్రథమ మసీహ్ కన్న ఘనతలో, కార్యసిద్ధిలో ఎన్నో రేట్లు ఉత్తముడనే అభిప్రాయంను కూడ కల్గి యున్నారు. కేవలం ఒకే మసీహ్ అని విశ్వసించే వారు కూడ మసీహ్ మరల వచ్చునప్పుడు చాలా ఔన్నత్యముతో వచ్చునని, రెండవ రాకకు, మొదటి రాకకు ఏ మాత్రం పోలిక ఉండదని ప్రకటించుచున్నారు. అలాంటి పరిస్థితులలో ఒకవైపు దేవుడు, అతని అవతార పురుషులు, సందేశహరులు చివరి కాలంలో రాబోవు మసీహ్ తన విద్యుక్త ధర్మం రీత్య ప్రథమ మసీహ్ కన్న గొప్పవాడని ప్రకటించిన పిదప నీవు ప్రథమ మసీహ్ కన్న గొప్పవాడవని ఎందుకు ప్రకటించుకున్నావని ప్రశ్నించినచో ఇది షైతాన్ చర్చ తప్ప మరేమి అనబడును?. కావున ప్రియులారా! మరియమ్మ కుమారుడైన ఏసు మరణించాడని, రాబోవు మసీహ్‌ని నేనేనని నిరూపించిన తరువాత కూడ ఏ వ్యక్తి అయితే ప్రథమ మసీహ్ గొప్పవాడని భావించునో అతడు పవిత్ర ఖుర్‌ఆన్, హదీసుల సాక్షిగా తరువాత కాలంలో అవతరించు మసీహ్‌కు ఎలాంటి ప్రాధాన్యత లేదని, అతడు ప్రవక్త కాదు, న్యాయధికారి కాదని, అన్ని ప్రథమ మసీహ్‌యే నని నిరూపించవలెను. వాస్తవమేమనగా అల్లాహ్ తాలా తన వాగ్దానము ప్రకారం నన్ను పంపినాడు. ఈ విషయంలో మీరు పోరాడ దలచినచో దేవునితో పోరాడుము. నేను కేవలం ప్రవక్తనే కాదు, ఒకవైపు ప్రవక్తను, మరోవైపు అనుచర ప్రవక్తను. తద్వార హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం దైవశక్తులను, దైవానుగ్రహముల ప్రావీణ్యతలను నిరూపించగలను.

+ దేవుని మహిమల ఆంతర్యమును ఎవరు కనుగొనలేరు. ఇస్రాయీల్ సంతితిలో అల్లాహ్ తాలా హజ్రత్ మూసా వంటి అరుదైన ప్రవక్తను అవతరింపజేసి, వారి(అ) కి తౌరాత్ గ్రంథమును ప్రసాదించెను. ఆ ఘనత వలనే వారు (అ) బలఅం బాఊర్‌తో పోరాడి “తహత స్సరఅ” కు అనుగుణంగా పడవేసిరి. అంతేగాకా బలఅం బాఊర్‌ను అల్లాహ్ తాలా కుక్కతో పోల్చెను. కాని అదే మూసా (అ) ఒక ఆస్థాన పండితుని ఆధ్యాత్మిక విజ్ఞానం ముందు తలదించుకోవలసి వచ్చెను. వారు(అ) ఆ దైవ రహస్యములను గూర్చి ఏ మాత్రం ఆచూకి కనుగొనలేక పోయారు. ఈ విషయమును గూర్చి అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్‌ఆన్‌లో **“ వవజద అబ్దన్ మిన్ ఇబాదినా అతైనాహు రహ్మతన్ మిన్ ఇబాదినా వ అల్లమ్‌నాహు మిల్లదున్న ఇల్‌మా”** అని తెలుపెను. (హఖీ ఖతుల్ వహీ, రుహాని ఖజాయిన్ సంపుటి 22, పుట 157-159)

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ

## ఇస్లామీయ ప్రభుత్వ విధాన పద్ధతి

**(ఉపన్యాసము హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని (రజి) : 28 డిశంబర్ 1950)**

### రాజ్యసభ యొక్క ముఖ్య ఉద్దేశ్యం

పైన పేర్కొనబడినట్లుగా రాజ్యసభ యొక్క ముఖ్య ఉద్ధేశ్యం రాజుగారి ప్రత్యేక శాసనాలను ప్రకటన చేయడం, ఢిల్లిలో రాజ్యసభను ఏర్పాటు చేయుటకు గల కారణం కేవలం బెంగాల్ విభజనను రద్దు చేస్తున్నట్లు ప్రకటన చేయడం, కాని ఈ లక్ష్యం ఎంత చిన్నది, ఎంత హేయమైనది. అన్నింటిని మించిన ఆశ్చర్యకర విషయం ఏమిటనగా ఆ విభజనను దేనినైతె 1911 లో రద్దు చేయడం జరిగినదో 36 సం॥ తరువాత మళ్ళి తెరపైకి రావడం జరుగుతుంది. 36 సం॥ తరువాత బెంగాల్ విభజన జరుగుతుంది, అది కూడ కేవలం రెండు రాష్ట్రాలుగా కాకుండ రెండు వేరు వేరు రాజ్యాలుగా విడిపోతుంది. ఈ విషయం ఒక వేళ ఆనాడే 5వ జార్జ్‌కు తెలిసి యుంటే ఆ ప్రకటన చేస్తున్నప్పుడు అతనికి హస్యం వచ్చేది, అంతేగాక తానెంత మూర్ఖపు పని చేస్తున్నానని ఆలోచించుకునేవాడు.

### ఖురాన్ శాసనాల ప్రకటన, దాని ప్రత్యేక లక్షణాలు.

ఇచట కూడ ఒక శాసనపు ప్రకటన జరుగుతుంది, ఆ శాసనం ఎలాంటిది? దానిని గూర్చి అల్లాహ్ ఇలా తెల్పుచున్నాడు, (అజ్జుమర్: 24) అనగా మేము ఒక సరిక్రొత్త రాజ్యాంగమును ప్రవేశపెడుచున్నాము, (ఏ విధముగానైతే ఆంగ్లేయులు వచ్చినప్పుడు భారతదేశపు సైనిక చట్టమును రూపొందించడం జరిగినదో) మేము ఒక నూతన గవర్నర్ జనరల్‌ను ప్రళయ కాలం వరకు నియమిస్తున్నాము, అతని ద్వారానే ప్రపంచ మార్గదర్శనం జరుగుతుంది, అందుకు తగిన దిశా నిర్ధేశాల కొరకు ఒక నూతన రాజ్యాంగాన్ని అతని ద్వారా అందించుచున్నాము, వాస్తవానికి మీ రాజ్యాంగానికి, అతని రాజ్యాంగానికి చాలా వ్యత్యాసం కలదు, మీరు రూపొందించిన చట్టాలను ప్రజలు భయంతో అనుసరిస్తున్నారు, ఒక వేళ వారు అనుసరించనిచో పోలీసులు వారిని శిక్షిస్తారని భయపడుచున్నారు, అంతేగాక ఆ చట్టాలను తయారు చేసిన వారి హృదయాలలో కూడ కొన్ని సందర్భాలలో అవి అసంపూర్ణ మైనవి అనే భావన కల్గుతుంది, దానితో వారు ఆ చట్టాలను సవరించడానికి ప్రయత్నిస్తుంటారు, కాని మా రాజ్యాంగం తనలో పరిపూర్ణతను కల్గియున్నది, పరిశీలకులలో ఏ ఒక్కరు ఈ విషయాన్ని తిరస్కరించలేరు.

### సరళమైన సంభాషణ

"**నజ్జల అహ్సనల్ హదీస**" మేము ప్రవేశ పెట్టినటువంటి రాజ్యాంగం ఎవరిపైన ఎలాంటి ఒత్తిడి చేయదు, అది కేవలం తన అధికారాన్ని స్వీకరింపచేసు కోవడం కొరకే కాకుండా ఉపయోగించవలసిన అత్యంత సరళమైన సంభాషణను అది ప్రపంచపరంగానైన, ఉపోద్ఘాతంగానైన, బాలల విషయంలోనైన యువకుల విషయంలోనైన పురుషుల విషయంలోనైన, స్త్రీల విషయంలోనైన, ఉచ్చరణకు అనుకూలించే శ్రేష్ఠమైన పదాలన్నింటిని తన శాసనాలలో క్రోడికరించుకున్నది, అంతేగాక ప్రళయ కాలం వరకు ఈ శాసనాలు రద్దు చేయబడవు, ప్రపంచపు ప్రభుత్వాలు అనేక సందర్భాలలో చాలా చర్చలు జరిపిన పిదప చట్టాలను రూపొందిస్తాయి, అయినప్పటికి కొంత కాలనికే వారే స్వయముగా ఆ చట్టాలను రద్దుచేస్తుంటారు, ఎలాగైన మధ్యపానాన్ని నిషేధించాలి అని అమెరికా చాలా ప్రయత్నం చేసింది. అందుకు తగిన ఒక చట్టాన్ని కూడ రూప కల్పన చేసినది, కాని కొంత కాలానికే తిరిగి మధ్యపాన విక్రయాలకు అనుమతి ఇవ్వవలసి వచ్చినది, అంతేగాక మధ్యపాన నిషేధ చట్టాన్ని కూడ రద్దు చేయడం జరిగినది.

కాని అల్లాహ్ తాలా తెల్పునట్లు మేము ఏ రాజ్యాంగాన్ని ప్రవేశపెడుచున్నామని ప్రకటించుచున్నామో అది అత్యంత సరళమైన సంభాషణలతో నిండియున్నది, సత్ వచనాలనిన్నయు అందులో కలవు, అంతేగాక అందులోని చట్టాలన్నియు ఆమోదించదగినవే, ఆచరించదగిననే, అందులో మానవుల అవసరములన్నింటిపై దృష్టిసారించడమైనది, ఆ రాజ్యాంగం నేటి నుండి 100 సం॥ లేదా 1000 సం॥ తరువాత కూడ రద్దు చేయబడునది కాదు, వాటిని సవరించవలసిన అవసరం కూడ రాదు.

### సంపూర్ణ రాజ్యాంగం

తదుపరి, మిక్కిలి వివరణతో ఇలా తెల్పెను. ఆ చట్టము ఏమిటి ? అది **కితాబన్** అనగా ఒక సంపూర్ణమైన గ్రంథము,

ఏ రోజున 5 వ జార్జ్ ప్రకటన చేయుటకు సభను ఏర్పాటు చేసినారో, ఆ రోజున అతను భారత సైనిక చట్టం గూర్చి ప్రకటన చేయలేదు, నూతన శాసనాలను వినిపించలేదు, కేవలం బెంగాల్ విభజన రద్దును మాత్రమే ప్రకటించడం జరిగినది, కాని అల్లాహ్ తాలా ఖుర్‌ఆన్‌ను గూర్చి ఈ విధంగా తెలుపుచున్నాడు, మేము మీ కొరకు కొన్ని శాసనాలనే ప్రవేశ పెట్టడం లేదు, ఒక సంపూర్ణ శాసన గ్రంథమును ప్రవేశపెడుచన్నాము, కొన్ని సందర్భాలలో ఒక సాధారణ మానవుడు కూడ కొంత భాగాన్ని రూపకల్పన చేయగలడు, అది సుమారు 1000, లేదా 2000సం॥ వరకు ఆచరణ యోగ్యమై యుండవచ్చును. కాని ఇచట ప్రశ్న మాత్రం పూర్తి రాజ్యాంగానిది, అది ఆది నుండి అంతం వరకు పరిపూర్ణంగ ఉండాలి, అంతేగాక అందులో ఏ నాటికి ఎలాంటి సవరణలకు అవకాశం ఏర్పడకూడదు, ఇంతటి మహత్యం మరే ఇతర గ్రంథాలకు లేదు, అందుకే అల్లాహ్: తెల్పుచున్నాడు, మేము ఏ రాజ్యాంగాన్నైతే ప్రవేశ పెడుచున్నామో అది ప్రథమంగా **అహ్సనల్ హదీస్** అనగా అందులో అతిశ్రేష్ఠమైన మరియు దృఢ విశ్వాసం గల శాసనాలు పేర్కొనబడ్డాయి, అంతేగాక అది ఆతిసుందరమైనది, ఎలాంటి లోపాలు నేని చట్టము అది. ద్వితియంగా = అది కేవలం ఏవైన కొన్ని భాగాలనే కాకుండ అన్ని రంగాలకు అనుకూలమైననటువంటి శాసనాలను మరియు వాటిపై ఆధిక్యతను సంతరించుకొని ఉండవలెను.

### ఇంగ్లాండ్‌లోని కొందరు బహాయి స్త్రీలతో చర్చ

నేను ఇంగ్లాండ్‌ను సందర్శిస్తున్న సమయంలో ఒక రోజు కొందరు బాహాయి స్త్రీలు నన్ను కలవడం కొరకు అచటకు వచ్చిరి, బహాయి ప్రజలు బాహాహుల్లహ్‌ను దైవంగా విశ్వసిస్తారు, అంతేగాక ఖురాన్ గ్రంథమును రద్దు చేయబడినదిగా భావిస్తారు. కాని ముస్లిముల పరిస్థితి, ఎంత దీనంగా ఉన్నదనగా మనపై ఉన్న శత్రుత్వం వలన బహాయిలను మంచి వారని పొగుడ్తుంటారు, మనపై వ్యతిరేక చర్యలు చేపడుతారు, కరాచిలోని కొన్ని పత్రికలు పేజిలకు పేజీలు బహాహుల్లాను పొగడ్తు ప్రచురిస్తారు, వాస్తవానికి అతడు దైవంగా ప్రకటించుకొన్నాడు, అంతేగాక ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల వారి అభిమతం ప్రవక్తగారి సామ్రాజ్యం అంతరించి పోయినది, కావున నేడు ప్రపంచానికి సరి క్రొత్త శాసనాల అవసరం కలదు అని పేర్కొందురు.

ఏదేమైనప్పటికి నన్ను కలవడానికి వచ్చిన బహాయి స్త్రీలలో ఒకరు షీంగాయి బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్ గారి శ్రీమతి, మరొకరు అమెరికా దేశస్థురాలు, మూడవ స్త్రీ మాత్రం ఒక అహ్మది బారిస్టర్ గారి శ్రీమతి, ఈవిడ ఇరాన్ దేశస్థురాలు అంతేగాక బహాయి మతస్థురాలు వీరితోపాటు ఇంగ్లాండ్‌కు చెందిన ప్రప్రథమ నూతన ముస్లిం అబ్దుల్లా కొయిలంగారు కూడ వచ్చిరి, మీరు బహాహుల్లాను ఎందుకు విశ్వసించడం లేదని ఆ స్త్రీల బృంధం రావడంతోనే నన్ను ప్రశ్నించిరి, నేను ఖురాన్‌ను విశ్వసించుచున్నందున అతనిని విశ్వసించడం లేదని సమాధానం తెల్పితిని, అందుకు వారు మీరు ఖురాన్‌ను ఎందుకు విశ్వసిస్తున్నారు? ఆ గ్రంథము రద్దు చేయబడదా? అని మరల ప్రశ్నించిరి మన చర్చ రద్దు సాద్యమా? అసాధ్యామా? అనే ఆంశం పైన కాదు, ఎందుకనగా ఏన్నో విషయాలు సాధ్యమైనప్పటికి, మనము వాటిని బహిష్కరించలేము ఉదా॥ వీరు మరణిస్తారా? లేదా? ఒక వేళ మరణించే అవకాశం ఉన్నచో ప్రస్థుతం మీరు మరణించారు అని చెప్పుకోవచ్చునా? మీరు ఏదో ఒకరోజు తప్పక మరణిస్తారు. కాని ఇప్పుడే మరణించారని చెప్పలేముగా అని నేను సమాధానం ఇచ్చాను.

ఏది ఏమైనప్పటికి ఏ గ్రంథమైన రద్దుచేయబడుతుందా? లేదా? అనే ప్రశ్నను వదిలి వేయము, ప్రశ్న ఏమిటంటే, ప్రస్థుతం ఖురాన్ రద్దు చేయబడినదా? లేదా? మరియు ఆచరణకు అనువైన ఏదైన ఆంశమును ఖురాన్‌లో లేనట్లుగా మీరు చూపగలరా? లేదా, ఖురాన్ గ్రంథంలో లేనటువంటి ఒక గొప్ప విషయంను బహహుల్లా బోధించినట్లుగా మీరు నిరూపించగలరా? అని వారిని ప్రశ్నించగా, విద్యను అభ్యసించాలి అని బహహుల్లా భోధించడం జరిగినది, ఇది ఎంత ఉన్నతమైన అంశం, అని ఆమె బదులిచ్చెను, అందుకు ప్రతి సమాధానంగా నేను రసూలే కరీం సల్లల్లాహు అలైహివసల్లం ఈ భోదనకు ఎంతటి ప్రాధాన్యతను ఇచ్చారంటే ఏ వ్యక్తికైన ఇద్దరు కూతుళ్లు ఉన్నచో అతడు ఆ ఇరువురికి ఉన్నతమైన విద్య నేర్పించి మంచి శిక్షణ ఇచ్చినట్లయితే అతనికి స్వర్గం లభించునని తెల్పడం జరిగినదని తెల్పితిని.

ప్రతికూలంగ ఆమె ఒకటిని మించి వివాహం చేసుకోకూడదని బహహుల్లా భోదించడం జరిగినది, కాని ఖురాన్ గ్రంథము బహుభార్యత్వానికి అనుమతి నిచ్చినది, అమెరికా, ఇంగ్లాండ్, ఐరోపా వంటి దేశాలు ఈ ఇస్లాం భోదనను అంగీకరించలేవు, *(మిగతా భాగము 8వ పేజిలో చూడగలరు)*

# జుమా ప్రసంగము

అల్లాహ్ తాలా కృపానుసారము నేటి నుండి అహ్మదియ్య జమాఅత్ ఇంగ్లాండ్ (జల్సా సాలానా) వార్షిక సభ ప్రారంభమగుచున్నది. ఇన్ షా అల్లాహ్. మధ్యాహ్నం నుండి అధికారికంగా సభ ప్రారంభమగును. సభలో పాల్గొనువారిని గూర్చి హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం ఆశించిన ఆశయములను సభికులందరు పూర్తి చేయు వారగుదురు గాకా!

ఉపన్యాసకులు, విద్యావేత్తలు ఇంత సమయంను వెచ్చించి సిద్ధము చేసుకున్న ఉపన్యాసములను ప్రతి ఒక్కరు శ్రద్ధతో ఆలకించవలెను.

కేవలం విజ్ఞాన పరంగా ఆనందము పొందదానికి కాకుండా ఏదేని విజ్ఞాన వంతమైన విషయము ద్వార శాశ్వత జ్ఞానోదయం కలగాలనే ఉద్దేశముతో ఉపన్యాసములను వినవలెను.

స్వచ్ఛతతో కృషి చేసినచో ఫలితం ప్రయోజనకరంగా, ప్రభావితంగా ఉండును. కాని మన సభలలో ఉపన్యాసకులకు గాని, శ్రోతలకు గాని ఈ విధమైన ఆలోచనలు ఉండవు, ఉండకూడదు. శ్రోతలు కేవలం తాత్కాలికంగా ఆనందమును పొందుటకు గాకుండా ఉన్యాసము లను శ్రద్ధగా ఆలకించి, వాటిని అర్థం చేసకొని వాటి ద్వారా తమను తాము సంస్కరించుకొంటు తమలో ఒక నూతన ఒరవడికి శ్రీకారం చుట్టుటకు ప్రయత్నించాలి.

ఈ సభ మనకు విద్యాపరంగా, ఆధ్యాత్మికంగా, ప్రగతి పరంగా, అనూకుల ఫలితములు కలిగించనిచో, మానవ బలహీనతల వలన ఉపన్యాసకుల ఉపన్యాసములతో సరియైన రీతిలో లబ్ధీ పొందనిచో చాలా విచారించ దగిన విషయము.

ముందుగా వచ్చినవారు దు:ఆలు దైవ స్మరణలు చేసుకోవలెను. ఇందుకు కూడ పుణ్యము లభించును. ప్రతి చిన్న చిన్న విషయాలకు అల్లాహ్ తాలా పుణ్యమును చేకూర్చును. "మస్జిద్‌లో వేచియున్నందుకు కూడ పుణ్యము లభించును".

అల్లాహ్ తాలా అన్ని విధాలుగా ఈ సభను శుభధాయకం చేయునుగాకా!, మన అందరి దు:ఆలను ఆమోదించును గాకా!, అన్నిరకాల దుష్టత్వముల నుండి మనలను రక్షించును గాకా!. (ఆమీన్)

**సయ్యిద్నా అమీరుల్ మొమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 12 ఆగస్టు 2016 ( 12 జహూర్ 1395 హి.ష) తేదీన మస్జిద్ ఫజల్, లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

అల్లాహ్ తాలా కృపానుసారము నేటి నుండి అహ్మదియ్య జమాఅత్ ఇంగ్లాండ్ (జల్సా సాలానా) వార్షిక సభ ప్రారంభమగుచున్నది. ఇన్ షా అల్లాహ్. మధ్యాహ్నం నుండి అధికారికంగా సభ ప్రారంభమగును. సభలో పాల్గొనువారిని గూర్చి హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం ఆశించిన ఆశయములను సభికులందరు పూర్తి చేయు వారగుదురు గాకా! సభలో పాల్గొనుటను ఏదేని ప్రాపంచిక జాతరలో పాల్గొనుట కాదని హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం తెల్పిన విషయమును అహ్మదీయులందరు గుర్తుంచుకోవాలి. ఈ విషయముపై ప్రత్యేక శ్రద్ధను కనబర్చవలెను. కావున పాల్గొను వారందరు ఈ రోజులలో తమ శ్రద్ధను ధార్మిక, ఆధ్యాత్మిక ప్రగతి వైపు దృష్టి కేంద్రికరించవలసిన అవసరమున్నది. సభలో ఈ ధోరణితో పాల్గొనని వారిపట్ల వారు అలైహిస్సలాం తమ అసంతృప్తిని వ్యక్త పర్చినారు.

( సేకరణ: షహాదతుల్ ఖుర్‌ఆన్, రూహాని ఖజాయిన్, సంపుటి 6, పుట 395)

సభలో పాల్గొనేవారి విజ్ఞాన, వివేక, ఆధ్యాత్మిక వృద్ధిని దృష్టి యందుంచుకొని సభ కార్యక్రమాలను, ఉపన్యాసకుల ఉపన్యాసములను ప్రణాళిక బద్ధముగా ఒక కమిటి నిర్ణయిస్తుంది. ఇది చాలా పెద్ద ప్రణాళిక. నిర్దేశిత పట్టికలో గల శీర్షికలను అనుమతి కొరకు వర్తమాన ఖలీఫగారి సన్నిధికి పంపించడం జరుగుతుంది. అప్పుడు కొన్ని శీర్షికలను, కొన్ని ఉపన్యాసములను ఎంపిక చేసి ఉపన్యాసకులకు అందించగా, వారు ఆ తరువాత సభలో పాల్గొనే వారి విజ్ఞాన, వివేక, ఆధ్యాత్మిక ఎదుగుదలకు కావలసిన ధాతువులను సిద్ధం చేసుకొందురు.

సభలో పాల్గొను వారందరు, సభ కార్యక్రమాలను, సభ సమయాలలో నిర్దేశిత సమయానుకూలంగా మౌనంగా కూర్చొని ఉపన్యాసములను శ్రద్ధతో వినవలెను. కొన్ని సందర్భాలలో కొందరు పురుషులు, మరి కొందరు స్త్రీలు ఉపన్యాస సమయాలలో సభా ప్రాంగణం నుండి బయటికి వచ్చి గుంపులుగా నిలబడి, కూర్చొని ఉపన్యాసములను శ్రద్ధగా వినకుండ ముచ్చట్లు కొనసాగించెదరని నాకు పిర్యాదులు అందుచున్నవి. వీటి వలన నేటి బాలలో ఈ ఆధ్యాత్మిక సభల ప్రాముఖ్యత కనుమరుగు అవును. ఒకవేళ పిల్లలు చిన్నవారే అయినచో, ఆటలు ఆడుకునే వయస్సు వారిది అయినచో, వారిని సంతోషపెట్టుటకు లేదా వారికి ఏదైన ఆట వస్తువును ఇవ్వదలచినచో, అట్టివారు తమ పిల్లలతో సభలో పిల్లలు గల తల్లిదండ్రుల కోసం ఏర్పాటు చేసిన ప్రదేశంలోనే కూర్చోవాలి, అక్కడే పిల్లలకు తగిన అన్ని రకాల ఏర్పాట్లు చేయబడును. అలా అని పసి పిల్లలు గల తల్లిదండ్రులు తమ పిల్లలను ఆడించుటకు వారి కొరకు ఏర్పాటు చేసిన స్థలంలో కూర్చొని కేవలం గుంపులుగా ఏకమై ముచ్చటించుకోవడం కూడ సమంజసం కాదు. సేవకులు వారిని వారించినచో వారు తమను తాము చక్కదిద్దు కొనుటకు బదులు మమ్ములను ఎందుకు వారించుచున్నారని సేవకులనే మందలించడం జరుగుతుంది. వాస్తవానికి ఈ తప్పిదము అతిథులదే కాని సేవకులది కాదు.

నేను ముందుగా తెల్పినట్లు ఉపన్యాసముల ఒక శీర్షికను ఒక కమిటి ప్రతి పాదించి నాకు పంపును. వాటిలోని ఏడు లేదా ఎనమిది శీర్షికలను నేను ఆమోదించెదను. ఆనంతరం ఎంపికైన శీర్షికలను ఉపన్యాసకులకు పంపబడును. వారు చాలా రోజులు శ్రమించి, కొందరు ఏకంగా నెల రోజులైనను శ్రమించి తమ ఉపన్యాసములను సిద్ధము చేసుకుందురు. ఎంతో కష్టపడి వారు ఆయా శీర్షికల పైన ఒక మంచి ఉపన్యాసమును తయారు చేసుకొని నిర్దిష్ఠ సమయంలో వినిపించుటకు ప్రయత్నించెదరు.

ఉపన్యాసకులు, విద్యావేత్తలు ఇంత సమయంను వెచ్చించి సిద్దము చేసుకున్న ఉపన్యాసములను ప్రతి ఒక్కరు శ్రద్ధతో ఆలకించవలెను.

వాటిలోని విషయాలను గుర్తుంచుకోవలెను. శ్రోతలు స్త్రీలు అయినను పురుషులైనను ఉపన్యాసములలో ప్రస్తావించిన విషయాలను 50 శాతం గుర్తుంచుకున్నను వారు తమ విద్యా, ధార్మిక, ఆధ్యాత్మిక ప్రమాణికమును పెంచుకోగలరని నేను భావించుచున్నాను.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక సందర్భమున ఇట్లనిరి: అందరు శ్రద్ధతో ఆలకించవలెను. ఇది విశ్వాసమునకు చెందినదైనందున పూర్తి అవగాహనతో, ఆలోచనతో వినవలెను. ఇందులో అలసత్వము, నిర్లక్ష్యము, అశ్రద్ధ వహించినచో ఎన్నొ దుష్ఫలితాలను కలిగించును. విశ్వాసములో నిర్లక్ష్యము వహించు వారిని ఉద్దేశించి ఏదైన విషయమును ప్రస్తావించునప్పుడు శ్రద్ధగా వినని వారికి ఉపన్యాసకులు ఎంత వాక్చాతుర్యంతో ఉపన్యసించినను వారికి ఎలాంటి ప్రయోజనం చేకూరదు. ఇటువంటి వారిని గూర్చి ఇట్లు తెలుపబడెను. అనగా వారికి చెవులు ఉన్నను వినరు, హృదయములు ఉన్నను వారు అర్థము చేసుకోలేరు. కనులు ఉన్నను వారు చూడలేరు. అందుకే మీరు బాగా జ్ఞప్తియందుంచుకొనుము. ప్రస్తావించిన ప్రతి విషయమును శ్రద్ధగా వినుము. శ్రద్ధగా వినని వ్యక్తి ఉపయోగకారి సహవాసములో ఎంత సుదీర్ఘ కాలము యున్నను ఎలాంటి ప్రయోజనం పొందలేడు.

(మల్ఫూజాత్ సంపుటి 3, పుట 142-143, ఎడిషన్ 1985, ప్రచురణ లండన్)

కొన్ని సందర్భాలలో సాధారణంగా కొందర్ని గూర్చి పిర్యాదులు అందుతుంటాయి. ఒకవేళ వాస్తవానికి పురుషులలో గాని, స్త్రీలలో గాని కొందరు నిర్దేశిత ప్రాంతం చివరలో కూర్చొని ముచ్చటించు వారున్నచో వారు ఇకపై సేవకులకు, ఉద్యోగులకు ఎలాంటి ఇబ్బందులను కల్గించమనే నమ్మకాన్ని కల్పించాలి. అంతేగాకా ఇకపై వారు సభ కార్యక్రమాలన్నింటిని శ్రద్ధతో వినుటకు ప్రయత్నించాలి. కేవలం విజ్ఞాన పరంగా ఆనందము పొందడానికి కాకుండా ఏదేని విజ్ఞాన వంతమైన విషయము ద్వార శాశ్వత జ్ఞానోదయం కలగాలనే ఉద్దేశముతో ఉపన్యాసములను వినవలెను.

అదే విధముగా మరి కొందరు కేవలం కొందరి ఉపన్యాసములనే వినుటకు సభకు వచ్చెదరు. ఇలాంటి వారిని ఉద్దేశించి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక చోట ఇలా తెల్పిరి: "కేవలం బాహ్యంగా ఉచ్చరించె మాట, మంతితోనే సంతృప్తి చెందకూడదని నేను నా జమాఅత్ సభ్యులకై, నా అస్థిత్వంకై, నా మనస్తత్వంకై ఆశించుచున్నాను. అంతేగాకా ఉపన్యాసకుడు ఎంత అద్భుతంగా ఉపన్యసించాడో, ఆ పదాల అమరిక ఎంత బాగుందో అని చెప్పుకొనుట వరకే సభ ఉద్దేశం పరిమితం కాకూడదు". మరల ఇట్లనిరి: " ఇలాంటి విషయాలతో నేను ఏ మాత్రం ఏకిభవించను. నేను నా స్వభావం రీత్యా, నా మనస్తత్వం రీత్య ఇష్టపడునది ఏమిటనగా కల్పితాలు లేకుండా, మొహమాటం పడకుండా వారు చేసే ప్రతి పని, మాట్లాడే ప్రతి మాట కేవలం అల్లాహ్ తాలా ప్రీతి కొరకే అయి ఉండాలి".

" ........ ముసల్మానులలో అతి పెద్ద క్షీణత రావడానికి గల కారణం కూడ ఇదియే. అలా కానిచో ప్రపంచములో ఎన్నో సమావేశాలు జరుగుతుంటాయి, ఎన్నో సంస్థలు, ఎన్నో సంఘాలు ఏర్పడినాయి, అచట గొప్ప గొప్ప విద్యావంతులు, ఉపన్యాసకులు, వాక్చాతుర్యం గల వారెందరో ఉపన్యసిస్తుంటారు, పద్యాలు వ్రాస్తుంటారు. కవులు వారి వర్గపు స్థితిగతులపై కవితలు వినిపిస్తుంటారు. అయినను వారి ప్రయత్నాల వలన ఇతరులు ఎందుకు ప్రభావితులు కాలేక పోవుచున్నారు?. వారి సమాజం రోజు రోజుకు ఎందుకు క్షీణిస్తుంది?". మరల ఇట్లు తెల్పిరి: " వాస్తవమేమనగా ఆయా సమావేశాలలో ఉపస్థితులయ్యే వారిలో స్వచ్ఛత ఉండదు."

( మల్ఫూజాత్, సంపుటి 1, పుట 398-399, 401. ఎడిషన్ 1985, ప్రచురణ లండన్)

ఈ విధముగా వారు (అ) ప్రపంచీకుల వాస్తవాన్ని చిత్రీకరించిరి. తమ ఉపన్యాసములు, తమ రచనలు ఆధ్యాత్మిక మైనవని తెల్పినను వాస్తవానికి అవి వారి పేరు ప్రఖ్యాతల కొరకే పరిమితమై ఉండును. వారు (అ) మరొక చోట ఇట్లనిరి: ఉపన్యాసకులు వారి ఉపన్యాసములను ప్రజల విజ్ఞాన, ఆధ్యాత్మిక అభివృద్ధిని పెంపొందించటకు అనుగుణంగా కాకుండా కేవలం వారిని పోగడ్తలతో ముంచెత్తాలనే కోరికతోనే ఉపన్యసిస్తుంటారు. ఈ విధముగా అట్టి ఉపన్యాసకులు వారి ఉపన్యాసంను ఆలకించే శ్రోతలనే తమ దేవుళ్ళుగా భావించుకొంటారు. మరొక చోట వారు (అ) ఇట్లు తెల్పిరి. అందుకే వారి ఉపన్యాసంను ఆలకించుటకు వచ్చెవారు కూడ స్వచ్ఛతతో సభలలో ఉపస్థితులు కారు, స్వచ్ఛతతో ఉపన్యాసములను వినరు.

(సేకరణ: మల్ఫూజాత్ , సంపుటి 1, పుట 401. ఎడిషన్ 1985, ప్రచురణ లండన్)

ఒకవేళ స్వచ్ఛతతో కృషి చేసినచో ఫలితం ప్రయోజనకరంగా, ప్రభావితంగా ఉండును. కాని మన సభలలో ఉపన్యాసకులకు గాని, శ్రోతలకు గాని ఈ విధమైన ఆలోచనలు ఉండవు, ఉండకూడదు. శ్రోతలు కేవలం తాత్కలికంగా ఆనందమును పొందుటకు గాకుండా ఉన్యాసములను శ్రద్ధగా ఆలకించి, వాటిని అర్థం చేసకొని వాటి ద్వారా తమను తాము సంస్కరించుకొంటు తమలో ఒక నూతన ఒరవడికి శ్రీకారం చుట్టుటకు ప్రయత్నించాలి. ఒకవేళ మన జమాఅత్‌లో కూడ తాత్కాలిక ఆనందము పొందువారు ఉన్నచో వారు కూడ తమను తాము సంస్కరించుకోవలెను.

అల్లాహ్ తాలా అనుగ్రహం వలనే మనము హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను విశ్వసించినాము. మనము ప్రతి పనిని కేవలం అల్లాహ్ తఆలా ప్రీతిని పొందుటకు చేసినప్పుడు ఈ ఉపకార హక్కుకు, అతని ఆదేశాలకు కృతజ్ఞతను చెల్లించు వారమగుదుము. కొందరి బలహీనతల వలన అధికుల ఆలోచన శైలి అందరిపై ఒకేలా మారకుడదని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మన దృష్టిని చిన్న చిన్న విషయముల వైపు సూచించడం జరిగినది. అంతేగాక సభలొ కూర్చొని మాట్లాడుట, అశ్రద్ధ వహించుట సబబేనని కొందరిని చూచి నూతన తరం భావించకూడదు. నేను ఈ విషయమును ప్రస్తావించడంలో గల అంతర్యం కేవలం గుర్తు చేయుటయే. ఇలా గుర్తు చేయబడినపుడు ఏదేని లోపమున్నచో దూరమగును. అప్పుడే మన నూతన తరం పిల్లలు, యువకులు సభ ప్రాముఖ్యతను గుర్తించగలరు. ఒకవేళ ఈ సభ మనకు విద్యాపరంగా, ఆధ్యాత్మికంగా, ప్రగతి పరంగా, అనూకుల ఫలితములు కలిగించనిచో, మానవ బలహీనతల వలన ఉపన్యాసకుల ఉపన్యాసములతో సరియైన రీతిలో లబ్ది పొందనిచో చాలా విచారించదగిన విషయము. అల్లాహ్ తాలా అతని ప్రవక్త (స) విషయములు, విశ్వసనియతతో కూడిన ప్రేమనురాగపు విషయములు, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో ప్రేమనురాగ విషయములు, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నిజమైన దాసులైన మసీహ్ మౌవూద్, మహ్దీ మౌవూద్ కు చెందిన వినయ విధేయత విషయములు ప్రజల మనసులలో నాటుకొని అనుకూల ప్రభావములు చూపే విధముగా తమకు కేటాయించిన శీర్షికలపై ఉపన్యసించు శక్తిని అల్లాహ్ తాలా వారికి అనుగ్రహించు గాకా!.

ఈ సభలో పాల్గోనుటకు వచ్చిన ప్రతి వ్యక్తి ఈ మూడు రోజులలో ప్రాపంచిక విషయములను పూర్తిగా వీడి తమ ధార్మిక, ఆధ్యాత్మిక ప్రామాణీకములను పెంచుకోవలెను. అల్లాహ్ తాలా అందరిని ఇందుకై అనుగ్రహించు గాకా!.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం అతిథులకు సేవ చేయుటకు సేవకులుగా తమను తాము సమర్పించుకున్న వారిలో కళాశాలల, పాఠశాలల, విశ్వవిద్యాలయాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఆచార్యులు కూడ యున్నారు. వ్యాపారము, లేదా ఉద్యోగము చేయువారు కూడ చాలా మంది గలరు. కొందరు ఎంతో పెద్ద గౌరవనీయ పదవులలో ఉన్నవారు కూడ గలరు. కాని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం అతిథుల సేవ చేయు స్ఫూర్తి ఒక పాఠశాల విద్యార్థున్ని, ఒక కూలీని, ఒక గౌరవనీయ పదవిపై యున్న ప్రాపంచీకముగా మంచిగౌరవము గల వ్యక్తిని ఒకే వరుసలో నిలిపెను. అందువలనే

సేవకుల పట్ల ఆ మర్యాదగా వ్యవహరించే కొందరు అతిథులు తమ భావాలను అదుపులో పెట్టుకోవలెను. సేవకుల స్వాభిమానాన్ని గుర్తించవలెను. అన్ని వేళలలో సహనముతో, ఓర్పుతో వ్యవహరించ వలెనని సేవకులకు హితబోధ చేయబడుతుంది. కాని మానవ తప్పిదముల వలన కొన్ని పరిస్థితులలో కొందరు సేవకులు కఠినంగా సమాధానమిస్తారు. అట్టి సేవకులకు సర్దిచెబుతు వారిని సంస్కరించ వలెను. ఆందోళన కలిగించే ఎలాంటి చర్యలకు అతిథులు పాల్పడ కూడదు. పిల్లలు, నవయువకులు ఎంతో స్ఫూర్తితో సేవలు చేయుటకు వస్తారు. కాని కొన్ని సార్లు అతిథుల అమర్యాద వ్యవహారముల వలన నిరాశకు గురి అవుతారు. సభలో పాల్గొను అహ్మదీయులు ఒక రకంగా అతిథులే. కాని అతిథులుగానే యుండలనె ఉద్దేశము వారికి ఉండ కూడదు. వారు సభల శుభములను పొందుటకు వస్తారు. నేను ముందుగా తెల్పినట్లు ఈ ఉద్దేశముతోనే సభకు రావలెను. అందుకే అనేకులు ఇచట బస చేయుటకు సముఖత చూపనందున నివాసము, భోజన సమయమున, పార్కింగ్‌లో వస్తూ, వెళుతూంటారు, ఆయా సందర్భాలలో లేదా మరే ఇతర సందర్భాలలో ఏదైనా ఇబ్బంది కలిగినను విశాల దృకృథము, ఆలోచనతో ఆయా ఇబ్బందులను ఎదుర్కొనవలెను. నేను గత జుమా ప్రసంగంలో తెల్పినట్లు ఈ ప్రాంతాన్ని తాత్కాలికంగా ఒక పట్టణముగా నిర్మించి, కొద్ది రోజులలోనే ఆనవాళ్ళు కూడ కనిపించ నంతగా శుభ్రము చేయాలి. సేవకులందరు ఈ పనులు చేస్తుంటారు. కావున ఈ తాత్కాలిక పట్టణ నిర్మాణం వలన సాధారణంగా కొన్ని ఇబ్బందులు ఎదురవుతాయి. సాధ్యామైనంత వరకు సౌకర్యాలను కల్పించుటకు ప్రయత్నించడం జరుగుతుంది. కాని శాశ్వత నిర్మాణంలో కల్పించు సౌకర్యములు మాత్రం ఇచట లభించవు.

గత సంవత్సరం ఒక మహిళ వారి స్థావరంలో వేడి అధికంగా ఉంటుంది, కావున ఎయిర్ కండిషన్‌ను ఏర్పాటు చేసినచో బాగుండునని తెల్పినట్లు నాకు తెలియజేయడం జరిగినది. ఈ విషయం నాకు తెలుసు, ఇక్కడి నిర్వాహకులకు కూడ తెలుసు. కాని ఆ ప్రాంతంలో ఎయిర్ కండీషన్ ఏర్పాటు చేయుట చాలా కష్టం. ఒకవేళ వేడి అధికంగా ఉన్నచో ద్వారములు తెరువ వలెను. తద్వారా గాలి ధారళంగా వీచును. ప్రజలు ఈ విషయమును సాధారణమైనదిగానే భావించెదరు. లేదా ఒక ఫ్యాన్‌ను ఏర్పాటు చేయుటను సాధారణ విషయంగానే భావించెదరు. కాని కొన్ని టెక్నికల్ ఆటంకములు, సమస్యలు కూడ ఎదురవు తుంటాయి. వాటి వలనే ఫ్యాన్‌లను కూడ బిగించలేక పోవుచున్నాము. అంతేగాకా ఖర్చును కూడ దృష్టి యందుంచుకోవాలి. రబ్వాలో సభలు జరిగినప్పుడు లేదా ఖాదియాన్‌లో సభలు జరుగునప్పుడు ప్రజలు చలిలో కప్పు లేకుండా కొన్ని సార్లు వర్షములో కూడ సభ కార్యక్రమాలను విందురు. చలిని కూడ భరింతురు. పాల్గొను వారికి ఇటువంటి చిన్న చిన్న ఇబ్బందులు తలెత్తినను భరించ వలెను. వేడిని భరించ వలసి వచ్చినను భరించవలెను.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక సందర్భమున వివిధ ఏర్పాట్లను ఆశించే వారిని గూర్చి ఇట్లనిరి. "అక్కడ విశ్రాంతి లభించును, చల్లని పానియాలు దొరకును. రుచికరమైన వంటలు వడ్డించబడుననే ఆలోచనలతో ఒక అతిథి వచ్చినచో అతడు ఆయా సౌకర్యముల కొరకే వచ్చినట్లు అగును. వాస్తవానికి అతిథికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని విధాల సేవలు చేయుట ఆతిథ్యమిచ్చు వారి బాధ్యత, కాని అతిథియే స్వయంగా అలా ఆశించడం అతనికి నష్టదాయకమగును.

(మల్ఫూజాత్ సంపుటి2, పుట 372. ఎడిషన్ 1985, ప్రచురణ లండన్)

రాత్రింబవళ్ళు కష్టపడి అన్ని విభాగాలలో ఆతిథ్య హక్కును చెల్లించుటకు కృషి చేయుచున్న సేవకుల పట్ల, ఈ రోజులలో కల్పించిన వసతుల పట్ల అతిథులు కృతజ్ఞతలు తెలుపవలెను. అల్లాహ్ తాలా ప్రీతిని పొందుటకు ఏమి చేయాలనే ప్రయత్నములో అతిథులు ఈ మూడు రోజులను గడుప వలెను. అల్లాహ్ తాలా శుభములను ఆశించుచు, అతనితో మంచిని కోరుచు ప్రతి దుష్టత్వము నుండి అల్లాహ్ తాలా శరణమును యాచించుచు ఈ రోజులను గడుపవలెను. ఆ॰ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. ఎవరైనా ఒకచోట నివాసమును ఏర్పర్చుకొను నప్పుడు లేదా తాత్కాలిక విడిది చేసేటప్పుడు "నేను అల్లాహ్ తాలా సంపూర్ణ వాక్యముల శరణములో వచ్చుచున్నాను, ప్రతి దుష్టత్వము నుండి అల్లాహ్ తాలా శరణములో వచ్చుచున్నాను "అని దు:ఆ చేయవలెను. తద్వారా ఆ వ్యక్తి ఆ విడిదిని వీడునంత వరకు లేదా అక్కడి నుండి మరో చోటుకు ప్రయాణించు వరకు అతనికి ఏదియును నష్టము కల్గించదు.

( ముస్లిం కితాబు జ్జికర్ వ దు:ఆ, బాబ్ అతౌవూజ్ మిన్ సూఇల్ ఖజా...హదీస్ 2708)

నేటి పరిస్థితుల దృష్ట్యా ఎప్పుడు ఏ విపత్తు ఎదురవుతుందో ఎవరికి తెలియదు. ఏ దుష్టుడు ఎలాంటి దుష్టత్వంనకు పాల్పడునో అంచన వేయలేము. అందుకే మనము ఈ రోజులలో అధికంగా దుఆలు చేయవలెను. ఈ దుష్టులు ఏ విధముగా నష్టము కల్గించాలని ప్రణాళికలు రూపొందించు కున్నారో తెలియదు. వారి ప్రణాళికల నుండి, వారి దౌర్జన్యముల నుండి అల్లాహ్ తాలాయే మనలను రక్షించును గాకా! మరల అనారోగ్య సమస్యలు కూడ గలవు. అనేకులు వారి పసి పిల్లలతో ఈ సభకు వచ్చేస్తున్నారు. అనేకులు చాలా ఉత్సాహంతో ఈ సభలో పాల్గొనుటకు వస్తున్నారు. ఈ రోజులలో పగలు హెచ్చు తగ్గుల కారణంగా ప్రజలకు, పిల్లలకు కొన్ని ఇబ్బందులు ఎదురు కావచ్చును. అయినను అతిథులు వాటిని పట్టించుకోవడం లేదు. పిల్లలు చాలా మృదువుగా ఉంటారు. వారికి ఎలాంటి ఇబ్బందులైన ఎదురు కావచ్చును. కావున ఈ బాధలన్నింటిని కేవలం అల్లాహ్ మాత్రమే దూరం చేయగలడు. కావున ఈ బాధలన్నింటి నుండి దూరముండుటకు మనము అల్లాహ్ తాలతో దు:ఆలు చేయవలెను.

దుఆల ఆమోదము కొరకు ప్రార్థనల హక్కులను చెల్లించుట తప్పనిసరి అని ప్రతి అహ్మదీయునికి తెలియును. అందుకు అల్లాహ్ తాలా ఆదేశాలను పాటించుట కూడ అనివార్యము. కావున ఈ రోజులలో ఈ కోణములో కూడ తమ జీవితములను సవరించుకొనుము. ఈ రోజులలో అలవాటు చేసుకున్నందున తదుపరి రోజులలో కూడ ఈ అలవాట్లను శాశ్వత జీవిత భాగములుగా చేసుకోవలెను.

నేను పిల్లలతో వచ్చె తల్లిదండ్రులను గూర్చి ప్రస్తావించడం జరిగినది. రాత్రి కూడ కొందరు వచ్చినట్లు నాకు తెలసినది. కాని మన నిర్వాహకుల వద్ద దుప్పట్లు, పడక దుస్తువులు సరిపడునన్ని లేకుండెను. అందువలన కొందరు పసి పిల్లల తల్లిదండ్రులకు ఇబ్బందు లెదురైనవి. తమ వెంట తెచ్చుకున్న దుప్పటిలో పిల్లలను నిద్రపుచ్చడం జరిగినది. ప్రజలు ఉత్సాహం, అభిమానం వలన చిన్న చిన్న పిల్లలను కూడ తీసుక వస్తుంటారు. 9, 10 మాసాల పిల్లలను, లేదా సంవత్సరము, రెండు సంవత్సరాల పిల్లలను కూడ తీసుక వస్తుంటారు. వారందరు ఈ గుడారంలోనే బస చేయుటకు సిద్దముగా ఉంటారు. ఇక్కడ సౌకర్యములు సరిగా లేవు, చలి ఎక్కువగా ఉన్నది. మీరు వేరే చోటుకు వెళ్ళాలని సూచించినచో మాకు ఈ సౌకర్యములు చాలునని, మేము మా పిల్లలు ఈ చలిని తట్టుకోగలమని, సభల నుండి పూర్తి ప్రయోజనాలను పొందుటకు మేము ఇక్కడే ఉంటామని సమాధానం ఇస్తుంటారు. కొందరు సౌకర్యాలను కల్పించాలని కోరువారుండగా అల్లాహ్ తాలా కృపానుసారం అధికులు మేము కేవలం సభలో పాల్గొనుటకు వచ్చినామని, కొద్ది పాటి ఇబ్బందులు ఎదురైనను తట్టుకోగలమని సమాధానం ఇచ్చువారు కూడ గలరు. తమది గట్టి శరీరమేనని, తమ పిల్లలను గట్టి శారీరికులుగా తయారు చేయవలె నని వారు కోరుకుంటారు. మొత్తమునకు దైవ అనుగ్రహములను తమ వెంట తెచ్చు అతిథులు కూడ ఉంటారు. వారి వలన అతిథ్యమిచ్చు వారికి కూడ సౌలభ్యం కల్గుతుంది.

నేను తెల్పినట్లు రాత్రి చాల మందికి ఇబ్బంది కల్గినది. రాత్రి

కల్గిన ఇబ్బందులకు కారణాలు ఏవైనను అవి దుప్పట్లు లేక ప్రక్క దుస్తువులు సరిపడునన్ని లేనందునేనని తెలసినది. కావున ఈ రోజు రాత్రి అలాంటి ఇబ్బందులు ఎదురవ్వకుండ నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేస్తు వారికి సౌకర్యములు కల్పించుతారని నేను ఆశిస్తున్నాను. ఇన్షా అల్లాహ్.

సభలో పాల్గొను వారు గుర్తుంచుకోవలసిన మరో విషయము ఏమనగా ఆలస్యముగా వచ్చినప్పుడు కల్గే అల్లరిని దూరం చేయుటకు నమాజుల సమయములలో ముందుగానే వచ్చి కూర్చొగలరు. ఒకవేళ భోజనం ఆరగించుట పూర్తి గాకున్నచో భోజన నిర్వాహకులు వేదిక అధికారులకు గాని, నమాజ్ నిర్వాహకులకు గాని అతిథులు భోజనం చేస్తున్నారని, 10 లేదా 15 నిమిషాలు వేచి ఉండమని ముందుస్తు సమాచారం అందించినచో, ఆయా నిర్వాకులు నాకు సమాచారం అందించెదరు. తద్వారా కొద్ది పాటి ఆలస్యంతో నమాజ్ ప్రారంభించ వచ్చును. అదియేగాకుండా ఇతర దేశాల నుండి వచ్చిన అతిథులతో పరిచయ సమావేశం ఏర్పాటు చేసినప్పుడు లేదా ముస్లిమేతరులతో సంభాషించు నప్పుడు నేను కూడ కొద్దిపాటి ఆలస్యంతో వస్తుంటాను. అలా ఆలస్యంగా నేను వేదికపైకి వచ్చి నమాజ్ ప్రారంభించిన పిదప కూడ అధికులు సభా ప్రాంగణంలోకి పరుగుడితు రావడంను నేను గమనించాను. కావున అతిథులు, శిక్షణ కార్యకర్తలు ఈ అంశం వైపు శ్రద్ద చూపాలి. ఎందుకనగా వారు కర్రతో ఏర్పాటు చేసిన సభా ప్రాంగణంపై పరుగెత్తడం తరువాత రావడం వలన శబ్దం వస్తుంది. సాధ్యమైనంత వరకు శబ్దం రాకుండ ఉండుటకు తగిన ఏర్పాట్లు తీసుకోవడం జరుగుతుంది. అయిన కూడ శబ్దం వస్తుంటుంది. కావున సమయాను కూలంగా వచ్చి కూర్చొవాలి. ముందుగా వచ్చినవారు దు:ఆలు దైవ స్మరణలు చేసుకోవలెను. ఇందుకు కూడ పుణ్యము లభించును. ప్రతి చిన్న చిన్న విషయాలకు అల్లాహ్ తాలా పుణ్యమును చేకూర్చును. "మస్జిద్‌లో వేచియున్నందుకు కూడ పుణ్యము లభించును".

(సహీ బుఖారి, కితాబుల్ అజాన్ బాబ్ ఫజలుస్వాలాతుల్ ఫజర్ ఫి జమాఅతి హదీస్ 651)

అందువలనే ఏ పుణ్యమును కూడ వృదా చేసుకోకూడదు. ఈ రోజులు చాలా ప్రధానమైనవి. వీటి నుండి ప్రయోజనం పొందవలెను. బయట నిలబడి అనవసర విషయాలను చర్చించుకొనుచు సమయంను వృదా చేసుకొనుటకు బదులు నా రాకకు ముందే , నమాజ్‌లు ప్రారంభించక ముందే లోనికి చేరుకొవలెను. కర్రలతో చేసిన వేదికై నందున త్వర త్వరగా అడుగులు వేసినచో శబ్దం వచ్చును. తద్వార నమాజ్‌లు సల్పేవారికి భంగం వాటిల్లును.

అదే విధముగా నమాజ్ సమయాలలో, సభ సమయాలలో తమ తమ ఫోన్‌లను స్విచ్ ఆఫ్ చేసుకోవలెను. లేదా నిశబ్దంలోకైన మార్చుకోవలెను. ఒకవేళ ఎవరికైన అనుకోకుండా ఎద్దైన అత్యవసర ఫోన్ కాల్ వస్తుందని భావించినచో వారు ఫోన్ శబ్ధంను తగ్గించు కోవలెను. ఈ సంవత్సరము ఇక్కడి నిర్వాహకులు ఇచట ఫోన్ సౌకర్యమును మెరుగు పర్చిరి. పట్టణాలలో వచ్చినట్లు ఇచట కూడ ఫోన్ సిగ్నల్ వచ్చునని నిర్వాకులు ధీమా వ్యక్తం చేయుచున్నారు. వారి ధీమా వలన అనేకులు ఇచటి సిమ్ కూడ కొనుగోలు చేసి ఉండవచ్చును. అందువలనే మరోసారి తెలుపునది ఏమనగా ఇక్కడ చేయబడిన ఏర్పాట్ల వలన ప్రతి ఒక్కరి ఫోన్ సభ సమయాలలో మరియు నమాజ్‌ల సమయంలో మారు మ్రోగినచో ఇతరులకు ఇబ్బంది కల్గును. ఇది మరొక సమస్యగా మారును.

ఇదే విధముగా సభలో పాల్గొనుటకు వాహనాలతో వచ్చెవారు నిర్వాహకులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ఉండుటకై రవాణ శాఖ వారికి సహకరించవలెను. ఏర్పాట్లన్నియు మెరుగ్గా సాగుటకు సభలో పాల్గొను వారి సహాయం ఎంతో అవసరం. స్కానింగ్ శాఖకు కూడ పూర్తిగా సహకర మందించగలరు. ఈ ఏర్పాట్లన్నియు సభలో పాల్గొను వారి సౌకర్యార్థము, రక్షణ కొరకై చేయబడుచున్నవి. సేవకులైనను, కాకున్నను సభలో పాల్గొను అహ్మదీయులందరు నిర్వాహనలో బాగాస్వాములేనని గుర్తుంచుకోవలెను. ఇదియే అహ్మదియ్య జమాఅత్‌కు సౌందర్యము. కావున ప్రత్యేకించి పార్కింగ్, స్కానింగ్, భోజనశాల, సభా ప్రాంగణాలలో ప్రతి ఒక్కరు జాగరూకులుగా ఉంటు, చురుకుగా ఉంటూ తమ చుట్టు ప్రక్కల నిఘాపెట్టవలసిన అవసరము ఎంతైన గలదు. ఎక్కడైన అనుమానస్పద కదలికలు, వస్తువులను చూసినచో వెంటనే నిర్వాహకులకు సమాచారం అందించవలెను. తాము కూడ స్వయంగా జాగరూకులుగా ఉండవలెను.

అదే విధముగా తమ స్వీయ గూడరాలలో ఉండువారు లేదా జమాఅత్ ఏర్పాటు చేసిన సాముహిక గూడరాలలో బస చేయువారు తమ విలువైన నగదును, వస్తువులను జాగ్రతగా దాచుకోవలెను. ప్రత్యేకంగా మహిళలు తమ వెంట తెచ్చుకున్న ఆభరణాలను పదిల పర్చుకోవలెను. వాటిని అలంకరించుకోవలెను. ప్రపంచ వేడుకల వలె గాకుండా ధార్మిక సభలకు వచ్చునప్పుడు ప్ర ప్రథమముగా ఆభరణములను తీసుక రాకూడదు. ఒకవేళ రోజువారి ఆభరణాలతో వచ్చినచో వారు ఆభరణాలను గూర్చి, ఆలంకరణలను గూర్చి చర్చించు కోకుండా, తమ ఆధ్యాత్మిక వృద్ధి కొరకు ఈ రోజులలో సభల నుండి ప్రయోజనం పొందుటకు ప్రయత్నించవలెను.

ఈ సభల రోజులలో కొన్ని శాఖల వారు తమ తమ ప్రదర్శన శాలలను నిర్వాహించారు. వీటిలో చరిత్ర, పురాతన తత్వ శాస్త్రములకు సంబంధించిన ఎన్నో విషయాలను పొందుపర్చడం జరిగినది. ఇదే విధముగా రివూ వు ఆఫ్ రిలీజియన్స్ వారు కూడ పవిత్ర ఖుర్‌ఆన్ ప్రతులను, హ\u200cజ్రత్ ఈసా అలైహిస్సలాం మరణ వస్త్రమును కూడ ప్రదర్శనలో పెట్టిరి. గత సంవత్సరము కూడ ప్రదర్శనను ఏర్పాటు చేసిరి, కాని గత సంవత్సరము కన్న ఈ సంవత్సరము చాలా మెరుగ్గా ప్రదర్శనను ఏర్పాటు చేసిరి. ఈ రెండు ప్రదర్శనలు చాలా విజ్ఞాన వంతమైనవి. స్త్రీలకు పురుషులకు విడి విడిగా సమయాలను కేటాయించ బడినవి. కావున వీటితో ప్రయోజనం పొందుటకు ప్రయత్నించవలెను. నేను మరల తెల్పు విషయం ఏమనగా దు:ఆల వైపు ప్రత్యేక శ్రద్దను చూపగలరు. ఫరజ్ నమాజ్‌లు, నఫిల్ నమాజ్‌లు, దురూద్ షరీఫ్, దైవ స్మరణముల వైపు ప్రత్యేక శ్రద్దను కనబర్చవలెను. ఇతర దు:ఆలలో సమయమును గడుపవలెను.

అల్లాహ్ తాలా అన్ని విధాలుగా ఈ సభను శుభధాయకం చేయునుగాకా!, మన అందరి దు:ఆలను ఆమోదించును గాకా!, అన్నిరకాల దుష్టత్వముల నుండి మనలను రక్షించును గాకా!. (ఆమీన్)

**ఇహపరలోకములో క్షేమమును యాచించు దుఆ**


హజ్రత్ మూసా అలైహిస్సలాం తమ జాతి కొరకు ఈ దుఆ చేసిరి.

وَاكْتُبْ لَنَا فِي هٰذِهِ الدُّنْيَا حَسَنَةً وَّفِي الْاٰخِرَةِ اِنَّا هُدْنَا اِلَيْكَ

మా కొరకు ప్రపంచములో కూడ, పరలోకములో కూడ పుణ్యమును వ్రాయుము. నిశ్చయముగా మేము నీ వద్దకు (క్షమాపణ కోరుచు) వచ్చిన వారము.

(అల్ ఆరాఫ్:157)

దుఆలు కోరుచు: సేఠ్ ముహమ్మద్ బషీరుద్దీన్ జమాఅత్ మాజీ రాష్ట్రాధ్యక్షులు ఆం.ప్ర. మరియు కుటుంబికులు: హైద్రాబాదాద్

ప్రొ:॥ ముహమ్మద్ సలీమ్
9949356387
9949146660
Love for All Hatred for None

మస్రూర్ హోటల్
టీ, టిఫిన్, మీల్స్, చికెన్ బిర్యాని, ఫాస్టు ఫుడ్ లభించును.
నాయుడు పెట్రోల్ పంపు, ఖమ్మం రోడ్, వరంగల్, తెలంగాణ
**అన్ని కంపెనీల సెల్ రిచార్జ్‌లు చేయబడును.**

*(2వ పేజి తరువాయి భాగము)*

ప్రపంచం ఈ విధానాన్ని భరించలేదు, అని తెల్పెను, అందుకు నేను సమాధానమిచ్చుచు ప్రపంచం ఈ విధానాన్ని భరిస్తుందా? లేదా? అనే ఆంశంపై నేను చర్చించదల్చుకోలేదు, ముందు మీరు ఖచ్చితంగ చెప్పండి బహాహుల్లాహ్ బహు భార్యత్వాని నిషేదించినాడా? లేదా? అందుకు ఆమె ఖచ్చితంగ నిషేదించినట్లు తెల్పెను, మీరు బహుభార్యత్వాన్ని నిషేదించినట్లు చెబుతున్నారు కాని మరి బహాహుల్లా రెండో వివాహాం ఎందుకు చేసుకున్నాడు? అని ప్రశ్నించగా మీరు వారిపై నింద వేస్తున్నారు. వారు ఖచ్చితంగ రెండో వివాహం చేసుకొలేదని సమాధానం ఇచ్చెను, అందుకు నేను, అబ్దుల్ బహా వద్ద నివాసం ఉంటు ఆరు నెలలు పాటు అతని వద్ద ప్రత్యేక శిక్షణను పొందిన బృందంలోని ఇరాన్ దేశస్థురాలిని చూపిస్తు ఈ ఇరాని దేశస్థురాలిని అడగండి అని నేను ఆస్త్రీతో అనగా ఆ ఇరాని స్త్రీ మీ వాదోపవాదాలలో నన్ను ఎందుకు చేర్చుచున్నారు? మీరిరువురే వాదించుకొండి నన్ను వదిలి వేయండి అని అర్జించెను, అందుకు నేను ఆ ఇరాని స్త్రీతో ఇది ఒక సాక్ష్యము, మీరు సత్యాన్ని ఎందుకు దాస్తున్నారు? సత్యాన్ని మీరు బహిర్గతం చేయండి అని కోరగా ఆ ఇరాని స్త్రీ ప్రకటన చేయుటకు పూర్వమే బహాహుల్లా రెండో వివాహం చేసుకున్నాడు, అని తెల్పెను, దానితో ఆ అమెరికన్ స్త్రీ ప్రకటనకి పూర్వమే రెండో వివాహం చేసుకున్నాడు, సమాధానం లభించినదికదా? అని అత్యుత్సాహము ప్రదర్శించింది, అందుకు నేను, ప్రకటనకర్త తన జననం నుండే భవిష్య జ్ఞానం కల్గి ఉంటాడు అనేది మీ అభిమతం, బహు భార్యత్వం రద్దుచేయబడుతుందని తెలిసి అతను స్వయంగా రెండో వివాహం ఎందుకు చేసుకున్నట్లు ? అనగా అతనికి భవిష్యజ్ఞానం లేనట్లు, లేక అతడు దైవ ఆదేశములను ధిక్కరించినాడు అని అర్థం, ఒక వేళ అతనికి దైవ జ్ఞానం లేనట్లయితే అతని దైవ ప్రకటన అసత్యం, ఒక వేళ అతడు దైవాదేశమును ధిక్కరించిన వాడైతే ఆ స్థితిలో కూడ అతడు నిందితుడుగా నిలుస్తాడు. అంతేగాక ఈ ఆదేశము తరువాత అవతరించి నచో అతను రెండో భార్యతో ఎందుకు సహజీవనం కొనసాగించాడు? అతను విడాకులు ఎందుకు ఇవ్వలేదు? అని నేను ప్రశ్నించగా రెండో భార్యను తన సోదరిగా భావించినాడని ఆ స్త్రీ సమాధానం ఇచ్చెను, అందుకు నేను. ఈ నేపథ్యంలో కూడ అతనిపై ఆరోపణ నిలుస్తుంది. ఎందుకనగా అతను భవిష్యజ్ఞానం తెలిసినవాడు, మరియు రెండో భార్యను సోదరిగా భావించవలసి వస్తుందని తెలిసి వివాహం ఎందుకు చేసుకున్నాడు? ప్రస్తుతం ఈ ఆంశమును కూడ వదిలి వేయుము. సోదరితో సహజీవనాన్ని మీరు అంగీకరిస్తారా ? అని నేను ప్రశ్నంచగా మీరు దుర్భషలాడుచున్నారు అని ఆస్త్రీ కోపగించుకొనేను, అందుకు నేను మీరు ఆ ఈరానీ స్త్రీని అడిగి తెలుసుకొండి అని ఆస్త్రీ సూచించగా. ఆ ఇరానీ స్త్రీ ప్రారంభంలో మా చర్చలో పాల్గనుటకు అయిష్టత కనబర్చినపటికి పదే పదే కోరగా చివరికి నా ప్రోత్సాహం వలన ఆమె అవును వాస్తవానికి బహాహుల్లాహ్‌కు అతని రెంబో భార్య ద్వారా ఇద్దరు పిల్లలున్నారు అని సమాధానం ఇచ్చెను.

## ప్రళయకాలం వరకు కొనసాగే ప్రణాళిక

గత గ్రంధాలన్ని రద్దు చేయబడినప్పుడు ఖురాన్ గ్రంథం ఎందుకు రద్దు చేయబడదని మేము ఎలా విశ్వసించాలి అని ప్రజలు వారి వారి అభిప్రాయాన్ని వ్యక్త పరుస్తూనే ఉంటారు, కాని ఖురాన్ గ్రంథంలో ఆదేశించబడని ఏదైన ఒక ప్రపంచ ఆచరణ యోగ్యమైన ఆంశాన్ని మాత్రం వారు చూపించరు, చివరకు ఆచరణా యోగ్యము కాని ఏదైన అంశాన్ని ఖురాన్ గ్రంధము ఆదేశించినట్లు కూడ చూపరు, 1300 సం॥ గడిచినవి, ప్రపంచంలోని ఏ ఒక్కరు కూడ ఖురాన్ గ్రంథంలోని ఏ చిన్న ఆంశమునైన సవరించుటకు అనువైనదని నిరూపించలేకపోయారు, అందుకే రాబోయే కాలంను కూడ దృష్టియందుంచుకొని ఇది ప్రళయకాలం వరకు కొనసాగబడె మరియు ఆచరణాత్మకమైన ప్రణాళిక అని మేము సగర్వంగా తెలుపుచున్నాము. ఎందుకనగా 1300 సం॥ గడిచిన పిదప మరోసారి అల్లాహ్ నుండి వచ్చిన ఒక సంస్కర్త ఇది ప్రళయ కాలం వరకు కొనసాగే గ్రంథము, దీని రాజ్యాంగం ఒక నిర్దిష్ట నిదర్శనం. ప్రపంచం వేల దశలలో నుండి ప్రయాణించినప్పటికి ఈ రాజ్యాంగంలో ఎలాంటి సవరణాలకు అవకాశం లేదు, ఇందులోని ఏ ఆదేశంలో మార్పులు చేర్పులు జరుగవు.

## మానవుని ఉనికి ప్రతిరూపమైన జ్ఞానం

మరళ ఇలా తెల్పెను **ముతషాబిహాన్** ఈ సంపూర్ణ గ్రంధము యొక్క ప్రధాన లక్షణం ప్రతిభింభించడం ప్రతిభింభించడానికి రెండు అర్థాలు కలవు అందులో మొదటి అర్థం మానవుని ఉనికికి ప్రతిరూపంగా నిలవడం, ఖురాన్ లో అల్లాహ్ తాలా ఇలా తెల్పుచున్నాడు, ఈ ఖురాన్ గ్రంథము ఏదైతే నీ వద్ద ఉన్నదో **ఫీ కితాబిమ్ మక్నూన్** (అల్ వాఖిఅ-79) ఇది ఒక రక్షణాత్మకమైన గ్రంధము, అనగా దీని ఒక కాగితం వ్రాతపూర్వకంగా నున్నది, రెండవ కాగితం మానవులందరి ఉనికిలో వ్రాయబడినది, మొత్తమునకు ఇరు రకాల ఖురాన్ గ్రంధం అని అర్థం, అందులో ఒకటి మానవుని ఉనికిలో ఉండగా, మరొకటి గ్రంధ రూపకంలో నున్నది, అందువల్లనే మానవుడి ఉనికిని వ్యతిరేకించే ఏ అంశం కూడ ఖురాన్ గ్రంధములో యునట్లుగా ఏ ఒక్కరు కూడ నిరూపించలేరు, ఈ అధారమే ఖురాన్ గ్రంధము ప్రళయ కాలం వరకు కొనసాగు గ్రంధము అని తెల్పుటకు అతిపెద్ద నిదర్శనం, ఎందుకనగా ఇది మానవుని నైజంకు అనుగుణంగా ఉన్నప్పుడు ఏ విధంగానైతే మానవుని నైజం మార్పుచెందదో ఆ విధముగానే గ్రంధం కూడ మార్పుచెందదు, ఖురాన్ గ్రంధం రద్దు చేయబడును అనే ఆలోచనలు కల్గిన వారందరితో మా ప్రశ్న ఏమనగా! మానవుని నైజం మారుతుందా? ఒక వేళ మారనిచో మరి ఖురాన్ గ్రంధము ఏవిధంగా మారుతుంది, ఇందులో నేటి వరకే మార్పులు జరుగలేదని మాత్రమే తెల్పడంలేదు, ప్రతిబింభం అనే పధం ద్వారా ఈ గ్రంధం ఏనాటికి మారదు అని నొక్కి చెప్పడం జరిగినది ఎందుకనగా ఇది మానవుని ఉనికికి ప్రతిరూపంగా నున్నది, మరియు మానవుని ఉనికి కూడ ఈ గ్రంధమునకు ప్రతిరూపకంగానే ఉన్నది, ఏనాటి వరకైతే మానవుని నైజం స్థిరంగా ఉంటుందో ఆనాటి వరకు ఇది కూడ కొనసాగుతూనే ఉంటుంది. గత గ్రంధాలలోని నాణ్యమైన విధ్యనంతయు ఖురాన్‌లో క్రోడికరించడం జరిగినది.

రెండవ అర్థం ఏమనగా- గతదైవ గ్రంధాలలోని నాణ్యమైన విద్యను కూడ ఈ గ్రంధం అందిస్తుంది, ఒక రకంగా ఇది మూసా యొక్క గ్రంధానికి ప్రతిరూపం, మరో రకంగా జర్తిష్ట్ యొక్క గ్రంధానికి కూడ ఇది ప్రతిరూపం, అధే విధంగా ఇది శ్రీ రామ్, శ్రీ కృష్ణుల గ్రంధాలకు కూడ ప్రతిరూపమే, **అహెసనల్ హదీస్** లో తెల్పునది ఏమనగా ఖురాన్ గ్రంధంలో శ్రేష్ఠమైన విషయాలన్నింటిని పేర్కోనడం జరిగినది, మరియు **ముతషాబహా** లో ఈ విధంగా తెల్పబడినది, అది ఏమనగా గత గ్రంధాలలోని శ్రేష్ఠమైన ఉన్నతమైన విషయాలన్నింటిని కూడ ఖురాన్ తనలో క్రోడికరించు కొన్నది, తౌరాత్‌లోని ఉన్నతమైన విషయాలు ఖురాన్‌లో గలవు, వేదాలలోని శ్రేష్ఠమైన విషయాలు కూడ ఖురాన్‌లో కలవు, షాండినిస్తాలోని మంచి, మంచి విషయాలన్ని ఖురాన్‌లో గలవు, మంచి విషయాలన్ని అందులో ఉన్నప్పుడు ఇతర గ్రంధాల వైపు తిరిగి చూడవలసిన అవసరం మనకు ఏనాడు కల్గదు.

## క్రైస్తవుల ఆరోపణ

క్రైస్తవులు తమ ఆరోపనలను వ్యక్తపరుస్తూ వారు యనాబిఉల్ ఇస్లాం వంటి కొన్ని పుస్తకాలను పై అంశంపై ప్రచురించడం జరిగినది. వాస్తవానికి ఖురాన్ గ్రంధం స్వయంగా ఈ విషయాన్ని అంగీకరిస్తున్నది, నేను ఫలాన ఆంశమును ఫలాన చోటునుండి, ఫలాన విషయంను ఫలాన చోటునుండి సేకరించాను అంతేగాక వాటిలో అక్కరకు రాని అంశాలన్నింటిని వదిలి వేయడం జరిగినదని తెల్పుచున్నది, ఒక వేళ ఖురాన్ గ్రంధంలో మంచి విషయాలన్ని క్రోడికృతంకానిచో ఖురాన్ వదిలి వేసిన ఆ విషయాలను మీరు అనుసరిస్తూ ఖురాన్ గ్రంధంలో ఈ విషయాలు లేవు అని మాకు చూపించండి, ఒక వేళ వదిలినవన్ని వ్యర్థాలే అయితే అట్టి వ్యర్థాలతో మాకు ఏం పని ? సహజముగా గేదలు, ఆవులు గడ్డి తిని పాలు ఇస్తుంటాయి, అలాంటప్పుడు ఆ పాలను చూసి ఇవి మేము వేసిన ఫలాన గడ్డి పాలు, ఇవి వారు వేసిన ఫలాన గడ్డిపాలు అని నిర్ధారించగలరా? అందుకని పాలుకు బదులు గడ్డిని తినగలరా? ఖురాన్ గ్రంధం కూడ కొన్ని విషయాలను సేకరించినప్పటికి వాటిని మనం సేవించేపాల వలే శుద్దపరచడం జరిగినది, అందుకే బైబిల్, జర్తిష్ట్ గ్రంధాలు, వేదాలు వాటినంతిని గడ్డితో పోల్చడం జరిగినది, అందుకే ఖురాన్ గ్రంధం ఆ విషయాలన్నింటిని సేకరించి ఏ విధంగానైతే గేదలు, ఆవులు గడ్డి తిని పాలు ఇస్తాయో ఆవిధంగానే వాటన్నింటిని గడ్డిరూపం నుండి పాలరూపంలోకి మార్చి ప్రపంచం ముందు ప్రవేశపెట్టినది. ఏది ఏమైనప్పటికి బైబిల్‌లో ఉన్నటువంటి కొన్ని విషయాలు, తౌరాత్‌లో ఉన్నటువంటి విషయాలు, ఆదే విధంగా ఇతర గ్రంధాలలో ఉన్నట్లుగా మరికొన్ని విషయాలు ఖురాన్ గ్రంధంలో కలవు. కాని ఈ గ్రంధం వాటన్నింటిని దిగువ స్థాయి నుండి ఎగువస్థాయి వరకు తీసుక వెళ్ళడం జరిగినది, మన వ్యతిరేకులకు గడ్డ తినడమే ఇష్టం అయినచో వారిని గడ్డియో తిననీయండి మనం మాత్రం పాలనే త్రాగుదాం.

❀❀❀❀❀

EDITOR
SYED RASOOL NIYAZ
SUB EDITOR: MOHAMMAD AKBAR
Mobile. :(+91) 9948692101
e-mail :badartel001@gmail.com
website:www.akhbarbadarqadian.in
:www.alislam.org

Title Code: PUNTEL00001
The Weekly **BADAR** Qadian
బదర్ వార పత్రిక ఖాదియాన్
Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516
Vol.1. Thursday 15 SEP 2016 Issue No.28

MANAGER
NAWAB AHMAD
Tel : (+91)-1872-224757
Mobile. : (+91) 94170-20616
e-mail :managerbadrqnd@gmail.com
ANNUAL SUBSCRIPTION:Rs.300/-

**నేను మీకు తెలుపు విషయం ఏమిటనగా మీరు చాలా శ్రద్దతో నా జుమా ప్రసంగములను క్రమం తప్పకుండ వినవలెను.**
**జుమా ప్రసంగములనే కాకుండా అనేక కార్యక్రమాలలో నేను ప్రసంగించిన ప్రసంగములను కూడ వినగలరు..**
**వీటి ద్వారా మీలో ఖిలాఫత్ పట్ల పూర్తి వినయ, విధేయతలు జనించును.**
**అల్లాహ్ తాలా కృపానుసారం ఎం, టి, ఏ లో చాలా మంచి, మంచి కార్యక్రమాలు ప్రసార మవుతుంటాయి.**
**వాటి నుండి ప్రయోజనం పొందుచు యువకులు, వృద్దులు అన్ని వయస్సుల వారు అహ్మదియ్యత్ మరియు ఇస్లాంను గూర్చిన విజ్ఞానంను వృద్ధి చెసుకోవచ్చును.**

## 14,15,16 ఆగస్టు 2015 న నిర్వహించిన అమెరిక వార్షిక సభ సందర్భమున అమెరిక వాసుల కొరకు హుజూరు గారి సందేశం

ప్రియమైన జమాఅత్ అహ్మదియ్య అమెరిక సభ్యులారా!

అస్సలాము అలైకుం వరహ్మతుల్లాహి వబర్కాతవు.

అమెరిక జమాఅత్ సభ్యులందరు తమ జాతియ వార్షిక మహాసభలను ఆగస్టు 14, 15, 16, 2015 వ తేదిలలో నిర్వహించనున్నారని తెలుసుకొని నేను చాలా సంతోషించాను. అల్లాహ్ తాలా మీ సభను విజయవంతం చేయాలని, అసంఖ్యాకమైన శుభములను చేకూర్చాలని, ఈ సభలో పాల్గొను వారందరు ఆధ్యాత్మిక ప్రయోజనాలను, అధిక లాభాలను పొందాలని నేను దుఆ చేయుచున్నాను.

ఈ సందర్భముగా నేను మీకు తెలుపు విషయం ఏమిటనగా మీరు చాలా శ్రద్దతో నా జుమా ప్రసంగములను క్రమం తప్పకుండ వినవలెను. తద్వారా మీరు ఖిలాఫత్‌తో చాలా సన్నిహిత, పటిష్టమైన అనుభంధమును ఏర్పర్చుకోవచ్చును. జుమా ప్రసంగములనే కాకుండా అనేక కార్యక్రమాలలో నేను ప్రసంగించిన ప్రసంగములను కూడ వినగలరు.. వీటి ద్వారా మీలో ఖిలాఫత్ పట్ల పూర్తి వినయ, విధేయతలు జనించును. అదే విధముగా మీ చిన్నారులకు కూడ ఈ అద్భుతమైన వ్యవస్థను గూర్చి వివరించండి. అవగాహనను కల్పించండి. వారిని కూడ ఈ అద్బుతమైన వ్యవస్థతో అనుసంధానం కమ్మని, వర్తమాన ఖలీఫ గారిని పూర్తిగా అనుసరించండని ప్రోత్సహించండి.

నేడు ఇస్లాం పున:రుద్దరణ కేవలం ఖిలఫత్ వ్యవస్థతోనే సాధ్యం. అందువలనే మీరు, మీ పిల్లలు ఈ శుభప్రధమైన ఖిలాఫత్ వ్యవస్థ నీడలో ఏకమై, ఈ వ్యవస్థతోనే మార్గదర్శనంను పొందుటకు ప్రయత్నించుము.

ఇదియే గాకుండా నేను మీకు ఉపదేశించు మరో అంశం ఏమిటనగా మీరు ప్రతి రోజు ఎం, టి, ఏ కార్యక్రమాలను తప్పకుండ చూచుటను మీ జీవిత బాగంగా చేసుకోవలెను. అందులో నా జుమా ప్రసంగములు కూడ ప్రసారమగును. అల్లాహ్ తాలా కృపానుసారం ఎం, టి, ఏ లో చాలా మంచి, మంచి కార్యక్రమాలు ప్రసార మవుతుంటాయి. వాటి నుండి ప్రయోజనం పొందుచు యువకులు, వృద్దులు అన్ని వయస్సుల వారు అహ్మదియ్యత్ మరియు ఇస్లాంను గూర్చిన విజ్ఞానంను వృద్ధి చెసుకోవచ్చును.

మీ సలహాల సంఘం నుండి కొన్ని ప్రతి పాదనలు నా వద్దకు పంపడం జరిగినది. వాటిని నేను ఆమోదించాను. ఆ ప్రతి పాదనలలో వ్యక్తిగతంగా, సామూహికంగా ఆధ్యాత్మికతలో దిగువ స్థాయిలో ఉన్నవారిని ఉన్నత స్థాయికి చేర్చుటకై ఒక ప్రతి పాదనను కూడ ప్రతిపాదించిరి. కావున ఆమోదం పొందిన ప్రతి పాదనలను తూచ తప్పకుండా ఆచరించగలరు. ఆ ప్రతి పాదనలను ప్రతి ఒక్కరు ( స్త్రీలు, పురుషులు ) ఆచరణాత్మక రూపంలో చూపాలి. ఒకవేళ వాటిపై ఆచరించలేకున్నచో వాటిని ఆమోదింప జేసుకోవడంలో అర్థం ఏమి ఉండదు.

అల్లాహ్ తాలా మీ మహా సభను అన్ని విధాలుగా విజయవంతం చేయును గాకా!. ఈ జల్సాను మీ దైవభీతి, ఆధ్యాత్మిక వృద్ధికి అనుకూలంగా మార్చును గాకా!, మరియు మిమ్ము ఆధ్యాత్మికంగా కూడ ప్రయోజనంను పొందునట్లు చేయును గాకా!. అల్లాహ్ తాలా ఎల్లప్పుడు మీపై శుభములను కురిపించును గాకా! ( ఆమీన్)

ఇట్లు,
మీ శ్రేయోభిలాషి
మిర్జా మస్రూర్ అహ్మద్
5వ ఉత్తరాధికారి,
13 ఆగస్టు 2015.

**122 వ వార్షిక సభ ఖాదియాన్ (ప్రారంభించి 125 సంవత్సరములు) 26, 27, 28 డిశంబర్ 2016 తేదీలలో జరుగును. ఇన్షాఅల్లాహ్**

125 వ వార్షిక సభ ఖాదియాన్ కొరకు 26, 27, 28 డిశంబర్ 2015 శనివారము, ఆదివారము, సోమవారమును సయ్యద్నా హజ్రత్ అమీరుల్ ముమినీన్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ ఆమోదించిరి. కనుక ఇప్పటి నుండే జమాఅత్ సభ్యులు ఈ శుభకరమైన సభలో పాల్గొనుటకు సంకల్పించి దుఆలతో సన్నాహాలు మొదలుపెట్టగలరు. ఈ దైవ సభతో సంపూర్ణ రీతిలో ప్రయోజనము పొందు అనుగ్రహము అల్లాహ్ తఆలా మనందరికి కల్పించుగాక! ఈ సభ శుభప్రదము, విజయవంతమగుటకు సత్య స్వభావికులు మార్గదర్శనము పొందుటకు కారణమగుటకు ప్రార్థనలు కొనసాగించగలరు. జజాకుముల్లాహ్.

*(నాజిర్ ఇస్లాహ్ వ ఇర్షాద్ మర్కజియ్య ఖాదియాన్)*




Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of the Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz